




# కరపత్రం

SINCE 2014

సోమవారం జనవరి 26, 2026 | సంపుటి : 2 | సంచిక : 110 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4


## పద్మ అవార్డులకు ఎంపికైన వారికి సీఎం రేవంత్ అభినందనలు.. త్వరలో సన్మానం




- పద్మ అవార్డు గ్రహీతలకు సీఎం రేవంత్ అభినందనలు
- పద్మ అవార్డు గ్రహీతలకు త్వరలో సన్మానం
- తెలుగు రాష్ట్రాల పద్మ విజేతలకు రాష్ట్ర సత్కారం
- అమెరికా పర్యటన అనంతరం ఘన సన్మానం
- విశిష్ట సేవలకు పద్మ పురస్కారాలు

తెలుగు రాష్ట్రాల నుంచి పద్మభూషణ్?, పద్మశ్రీ పురస్కారాలకు ఎంపికైన వారికి సీఎం రేవంత్ అభినందనలు తెలిపారు. ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి పర్యటన ముగించుకుని రాష్ట్రానికి తిరిగివచ్చిన అనంతరం పద్మ పురస్కారాలకు ఎంపికైన ప్రముఖులను ఘనంగా సన్మానించనున్నట్లు తెలిపారు.

రిపబ్లిక్ డే సందర్భంగా ఒక రోజు ముందు జనవరి 25న కేంద్రం పద్మ పురస్కారాలను ప్రకటించింది. ఎంపికైన వారిలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, ప్రముఖ క్యాన్సర్ వ్యాధి నిపుణులు నోరి దత్తాత్రేయుడికి పద్మభూషణ్ పురస్కారం లభించింది. సైన్స్ అండ్ టెక్నాలజీ రంగం నుంచి గద్దమణుగు చంద్ర మౌళి, కృష్ణమూర్తి బాలసుబ్రహ్మణ్యన్ , కుమారస్వామి తంగరాజ్ , వైద్య రంగంలో గూడూరు వెంకట్ రావు , పాల్కొండ విజయానంద్ రెడ్డి , పశుసంవర్ధక రంగంలో మామిడి రామా రెడ్డి , విద్యా--సాహిత్య రంగాల నుంచి మామిడాల జగదీశ్ కుమార్ , వెంపటి శశిశేఖర్ , వెంపటి కుటుంబ శాస్త్రి , కళా రంగం నుంచి దీపికా రెడ్డి , మురళీ మోహన్ , రాజేంద్ర ప్రసాద్ , గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ లకు పద్మశ్రీ పురస్కారాలు దక్కినందుకు ముఖ్యమంత్రి హర్షం వ్యక్తం చేశారు.

సేవా, కళా తదితర రంగాల్లో వారు అందించిన విశిష్ట సేవలు, అంకితభావాన్ని గుర్తించి ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాలకు ఎంపిక చేశారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

అమెరికా పర్యటన నుంచి తిరిగివచ్చిన తర్వాత పద్మ అవార్డు గ్రహీతలను సన్మానించనున్నట్లు ప్రకటించారు.

గతంలో పద్మ పురస్కారాలకు ఎంపికైన మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు, ప్రముఖ నటుడు చిరంజీవి తో పాటు ఇతరులను సీఎం రేవంత్ ఆధ్వర్యంలో శిల్పకళా వేదికలో ఘనంగా సన్మానించిన విషయం గుర్తు చేశారు. అదే విధంగా ఈ ఏడాది కూడా పద్మ పురస్కారాలకు ఎంపికైన వారిని ఘనంగా సన్మానించనున్నట్లు తెలిపారు.

## పద్మ పురస్కారాల జాబితా విడుదల.. తెలుగు ప్రముఖులు వీరే!

2026గానూ కేంద్ర ప్రభుత్వం పద్మ అవార్డులను ఆదివారం ప్రకటించింది. రిపబ్లిక్ డే సందర్భంగా ఒకరోజు ముందుగానే ఈ పురస్కారాల జాబితాను విడుదల చేసింది. ఐదుగురికి పద్మవిభూషణ్, 13 మందికి పద్మ భూషణ్, 113మందికి పద్మశ్రీ అవార్డులను కేంద్రం ప్రకటించింది. ప్రముఖ క్యాన్సర్ వైద్యుడు నోరి దత్తాత్రేయుడు పద్మభూషణ్ అవార్డుకు ఎంపికయ్యారు. యూజీసీ మాజీ ఛైర్మన్ మామిడాల జగదీశ్ కుమార్‌ను దిల్లీ కోటాలో పద్మశ్రీ వరించింది. ఏపీ, తెలంగాణకు చెందిన 13 మందికి పద్మ పురస్కారాలు వరించాయి.

పద్మశ్రీ అవార్డు గ్రహీతలు..
సినీనటుడు గద్దె బాబూ రాజేంద్ర ప్రసాద్– కళలు
మాగంటి మురళీ మోహన్ - కళలు
కృష్ణమూర్తి బాల సుబ్రహ్మణియన్ - సైన్స్ అండ్ ఇంజినీరింగ్



పాల్కొండ విజయ్ ఆనంద్‌రెడ్డి - వైద్యం
గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ - కళలు
డాక్టర్ కుమారస్వామి తంగరాజ్ - సైన్స్
రామారెడ్డి మామిడి (మరణానంతరం) - పశు సంవర్ధక, పాడి పరిశ్రమ
వెంపటి కుటుంబ శాస్త్రి - సాహిత్యం
గూడూరు వెంకట్రావు - వైద్యం
దీపికారెడ్డి - నృత్యకారిణి
గద్దమనుగు చంద్రమౌళి - సైన్స్ విభాగం

## ఆకతాయిలకు సింహస్వప్నం షీ టీమ్స్

- 2025లో 3,826 మంది రెడ్‌హ్యాండెడ్ గా అరెస్ట్
- మహిళల భద్రతకు పటిష్ట చర్యలు
- ఒక్క కాల్ చాలు.. షీ టీమ్స్ అండ
- షీ టీమ్స్‌తో వేధింపులకు చెక్



ఆకతాయిలకు సింహస్వప్నం షీ టీమ్స్ అని తెలిపారు హైదరాబాద్ సీపీ సజ్జనార్. 2025లో 3826 మంది ఆకతాయిలు రెడ్ హ్యాండెడ్‌గా చిక్కారని తెలిపారు. హైదరాబాద్‌లో మహిళల భద్రతకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఆడబిడ్డల జోలికొస్తే జైలు తప్పదని హెచ్చరించారు. ఆదివారం (జనవరి 25) ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో.. ఒక్క ఫోన్ కాల్ చాలు - షీ టీమ్స్ మీ రక్షణ కవచం అంటూ మహిళలకు భరోసా ఇచ్చారు. హైదరాబాద్‌లో ఏడాది కాలంలో 11 వందల 49 షీ టీమ్స్ ఫిర్యాదులు నమోదయ్యాయని.. అన్నింటికీ పరిష్కరించినట్లు చెప్పారు. మహిళలపై వేధింపులకు అడ్డుకట్టగా క్షేత్రస్థాయిలో పకడ్బందీ నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

మిగతాద్ది 2 లో




## నాంపల్లి అగ్నిప్రమాదం.. షాపు యజమాని అరెస్ట్

హైదరాబాద్:
నాంపల్లిలో నిన్న అగ్నిప్రమాద ఘటనపై ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించింది. ఈరోజు( ఆదివారం) ఫర్నీచర్ షాపు యజమాని సతీష్ బచానిని పోలీసులు అరెస్టు చేశారు. అగ్నిప్రమాద ఘటనలో చనిపోయిన పిల్లల తండ్రి యాదయ్య ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు అతనిని అరెస్టు చేశారు.

2

## సైట్ విజిట్ నిబంధన టెండర్లన్నీ రద్దు చేయాలి

- సైట్ సర్టిఫికెట్లపై శ్వేతపత్రం విడుదల చేయాలి
- బొగ్గు స్కామ్ నుంచి సీఎం రక్షణ యత్నం
- ప్లస్ టెన్ పద్ధతితో టెండర్ల దుర్వినియోగం
- సైట్ సర్టిఫికెట్లపై ఆరోపణలు



2లో..

హైదరాబాద్:
డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తన 40 ఏళ్ల అనుభవాన్ని ఉపయోగించి సీఎం రేవంత్‌ను బొగ్గు కుంభకోణం నుంచి బయటపడేసేందుకు యత్నించారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. ఈ స్కామ్‌ను బయటపెట్టిన తమ పార్టీపై బురద జల్లుతున్నారన్నారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో హరీశ్ మాట్లాడారు.

## రాష్ట్రాన్ని దోచుకున్నది బీఆర్ఎస్

- దోపిడీ పంచకాల్లోనే కేసీఆర్ కుటుంబ విభేదాలు
- బీఆర్ఎస్-కాంగ్రెస్ డూప్ ఫైట్లు
- సింగరేణిపై బీఆర్ఎస్, కాంగ్రెస్ దోపిడీ
- మున్సిపల్‌లో బీజేపీకే అవకాశం: కిషన్‌రెడ్డి

2లో..



ంకొత్తగూడెం
మాజీ సీఎం కేసీఆర్, బీఆర్ ఎస్ ఎమ్మెల్యేలు రాష్ట్రాన్ని దోచుకున్నారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఆదివారం కొత్తగూడెంలో ఏర్పాటు చేసిన భాజపా కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. "దోచుకున్నది పంచుకోవడంలో ఏర్పడిన విభేదాల కారణంగానే కేసీఆర్ కుటుంబం విచ్ఛిన్నమైంది. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు రెండూ డూప్ ఫైట్లు నిర్వహించుకుంటున్నాయి. సింగరేణి సంస్థను గతంలో బీఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం దోచుకుంటోంది.



## క్యాన్సర్‌పై యుద్ధంలో అలుపెరగని దత్తాత్రేయుడు.. మన పద్మభూషణుడు

క్యాన్సర్ అంటే మరణశాసనం కాదు.. అది జయించదగిన జబ్బు అని ప్రపంచానికి చాటారు. అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తూ.. ఎందరికో పునర్జన్మనిచ్చారు. మన దేశ మాజీ ప్రధానుల నుంచి అమెరికా అధ్యక్షుల వరకు అందరికీ ఆత్మీయ వైద్యుడిగా పేరుగాంచారు. ఆయనే డాక్టర్ నోరి దత్తాత్రేయుడు ఆయన సేవల్ని గుర్తిస్తూ కేంద్ర ప్రభుత్వం పద్మభూషణ్ పురస్కారాన్ని ప్రకటించింది.కృష్ణా జిల్లా మంటాడలో ఒక సామాన్య మధ్యతరగతి కుటుంబంలో దత్తాత్రేయుడు జన్మించారు. ప్రాథమిక విద్యాభ్యాసం మచిలీపట్నంలో సాగింది.

## రెండ్రోజుల్లో మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ - మంత్రి ఉత్తమ్

కోరుట్ల, మెట్ పల్లి పట్టణం:
అన్ని మతాల సమ్మేళనమే కాంగ్రెస్ పార్టీ అని.. దేశంలో భాజపాను ఓడించాలంటే తమ పార్టీతోనే సాధ్యమని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాశాఖమంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం రాత్రి జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో కోరుట్ల, మెట్ పల్లి మున్సిపల్ నాయకుల, కార్యకర్తల సమావేశంలో మంత్రి మాట్లాడారు. పార్టీ కోసం కష్టపడి టికెట్లు దక్కని వారు అధైర్య పడొద్దని.. వారికి నామినేట్ పదవులు ఇస్తామన్నారు. సన్నబియ్యం కోసం ఏటా రూ.13,600 కోట్ల నిధులు వెచ్చిస్తున్నట్లు చెప్పారు.



02




## నల్గొండ అభివృద్ధి చేసింది నేనే.. చేసేది నేనే: మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నల్గొండ జిల్లాను అభివృద్ధి చేసింది నేనే.. చేసేది నేనే.. అని అన్నారు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి. ఆదివారం (జనవరి 25) నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టిన ఆయన .. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలని పిలుపునిచ్చారు. 48 డివిజన్లలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ట్రాక్టర్ నడిపి పార్టీ శ్రేణుల్లో జోష్ నింపిన మంత్రి.. రూ.2,200 కోట్లతో కార్పొరేషన్‌లో అభివృద్ధి పనులు చేస్తున్నట్లు చెప్పారు.

## మేడారం..కిక్కిరిసిన భక్తజనం

తాడ్వాయి:
వనదేవతల మహా జాతర సందడి రోజురోజుకూ పెరుగుతోంది. ములుగు జిల్లాలో సమ్మక్క, సారలమ్మ జాతర ఈ నెల 28 నుంచి ప్రారంభం కానుండడంతో ముందుగానే భక్తులు మేడారం బాట పడుతున్నారు. ఆదివారం వేలల్లో భక్తులు తరలివచ్చి అమ్మవార్లను దర్శించుకున్నారు. రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు పొరుగున ఉన్న ఛత్తీస్ గఢ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ నుంచి ప్రత్యేక వాహనాలు, బస్సుల్లో కుటుంబ సమేతంగా వచ్చి మొక్కులు తీర్చుకుంటున్నారు. దీంతో మేడారంతో పాటు పరిసరాలన్నీ భక్తజనంతో కిక్కిరిసిపోయాయి. క్యూలైన్లలో బారులుతీరి గద్దెల ప్రాంగణం చేరుకొని బంగారం (బెల్లం) సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.



కరపత్రం
తెలుగు దిన పత్రిక
సోమవారం జనవరి 26, 2026

## నాంపల్లి అగ్నిప్రమాదం.. షాపు యజమాని అరెస్ట్

మొదటిపేజీ తరువాయి

కాగా నిన్న నాంపల్లిలో జరిగిన అగ్నిప్రమాదంలో అఖిల్ (7), ప్రణిత (11), హబీబ్ (35), ఇంతియాజ్ (32), బేబీ (43) చనిపోయినట్లు ఫైర్ డిజీ విక్రమ్ సింగ్ మాన్ ప్రకటించారు. సెల్లార్‌లో ఫర్నిచర్, కెమికల్స్ నిల్వ ఉంచడంతో బాధితులు మెట్ల మార్గంలో నుంచి రావడానికి ప్రయత్నించారన్నారు. ఐరన్ షట్టర్?కు తాళం వేయడంతో బాధితులు బయటకి రావడం కష్టమైందని తెలిపారు. ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని తెలిపారు.

## రాష్ట్రాన్ని దోచుకున్నది బీఆర్ఎస్

మొదటిపేజీ తరువాయి

డబ్బు కోసం పార్టీలు మారుస్తూ రాజ్యాంగానికి తూట్లు పట్టిస్తున్న కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు మున్సిపాలిటీ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని" అన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో అన్ని స్థానాల్లో భాజపా అభ్యర్థులు పోటీ చేయాలని ఆ పార్టీ నిర్ణయించిందన్నారు. క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసి కాషాయం జెండాను ఎగురవేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

## సైట్ విజిట్ నిబంధన టెండర్లన్నీ రద్దు చేయాలి

మొదటిపేజీ తరువాయి

“2025 మేలో సైట్ సర్టిఫికెట్ నిబంధన వచ్చింది. దీని తొలి లబ్ధిదారు సీఎం బంధువు, శోధా కన్‌స్ట్రక్షన్ యజమాని సృజన్‌రెడ్డి. ఆ తర్వాత అన్ని టెండర్లకు సైట్ విజిట్ నిబంధన పెట్టారు. ప్రతి టెండర్‌కు ప్లస్ టెన్ పద్ధతి ఫాలో అయ్యారు. స్కామ్‌లు జరగలేదని నమ్మించేందుకు భట్టి విక్రమార్క ప్రయత్నిస్తున్నారు. నైనీ కోల్ బ్లాక్ ఒక్కటే కాదు.. పారదర్శకత, నిజాయతీ ఉంటే సైట్ విజిట్ నిబంధన పెట్టిన అన్ని టెండర్లూ రద్దు చేయాలి. 2025 మే నుంచి ఎన్ని టెండర్లు పిలిచారు.. ఎంతమందికి సర్టిఫికెట్ ఇచ్చారో ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలి. తమకు సైట్ విజిట్ సర్టిఫికెట్లు ఇవ్వట్లేదని.. కావాల్సిన వారికే ఇచ్చారని జీసీసీ, మహాలక్ష్మి వంటి అనేక కంపెనీలు ఫిర్యాదు చేశాయి. నా వద్ద ఫొటోలు, వీడియోలు, మెయిల్స్ ఉన్నాయి. విచారణకు ఆదేశిస్తే ఆధారాలు ఇస్తా. సమయం వచ్చినప్పుడు అవన్నీ బయటపెడతా” అని హరీశ్‌రావు అన్నారు.

## ఆకతాయిలకు సింహస్వప్నం షీ టీమ్స్

మొదటిపేజీ తరువాయి

ఏడాది కాలంలో 15 షీ టీమ్స్ బృందాలు మఫ్టీలో పనిచేసినట్లు చెప్పారు. 2025 లో 3 వేల 826 మంది ఆకతాయిలు రెడ్ హ్యాండెడ్‌గా షీటీమ్స్ కు చిక్కారని తెలిపారు.

ఇందులో సోషల్ మీడియా పరిచయాలతో బ్లాక్‌మెయిలింగ్ కేసులు 366 ఉన్నాయని చెప్పారు. వ్యక్తిగత ఫోటోలు, వీడియో కాల్స్ రికార్డింగ్‌తో డబ్బుల డిమాండ్ చేసిన నిందితులపై కఠిన చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. అర్ధరాత్రి అసభ్య కాల్స్, కొత్త నంబర్లతో వేధింపుల కేసులో 121 మందిపై కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. మానసిక వేధింపులకు గురైన 50 మంది మహిళలకు షీ టీమ్స్ అండగా నిలిచిందన్నారు. ఫేక్ ఐడీలు, అసభ్య కంటెంట్ షేరింగ్ కేసులు 82 నమోదయ్యాయని.. సాంకేతిక ఆధారాలతో పరిష్కారం చూపినట్లు తెలిపారు. ప్రేమ, పెళ్లి పేరుతో మోసాల కేసులో 98 ఫిర్యాదులు రాగా, కౌన్సెలింగ్‌తో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. మహిళలపై వేధింపులు జరిగినా.. ఆన్ లైన్ లేదా ఫోన్ ల ద్వారా వేధింపులకు పాల్పడినా 100 కు డయల్ చేయాల్సిందిగా సూచించారు. షీ టీమ్స్ వాట్సాప్ నెంబర్ కు మెసేజ్ పెట్టినా లేదా ఫోన్ చేసినా యాక్షన్ తీసుకోనున్నట్లు తెలిపారు.

## క్యాన్సర్‌పై యుద్ధంలో అలుపెరగని దత్తాత్రేయుడు.. మన పద్మభూషణుడు

మొదటిపేజీ తరువాయి

కర్నూలు మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్?, హైదరాబాద్ ఉస్మానియాలో ఎండీ చేశారు. ఆ సమయంలోనే క్యాన్సర్‌ను అంతం చేయాలనే గట్టి సంకల్పాన్ని గుండెల్లో నింపుకొన్నారు. కేవలం 8 డాలర్లతో అమెరికా గడ్డపై అడుగుపెట్టారు. ఈనాడు ప్రపంచం గర్వించే స్థాయికి చేరుకున్నారు.

వైద్య ప్రపంచంలో డాక్టర్ నోరి పేరు వినగానే గుర్తొచ్చేది బ్రాకీ థెరపీ. అప్పట్లో క్యాన్సర్ చికిత్స అంటే శరీరమంతా రేడియేషన్ ఇచ్చే వారు. కానీ, డాక్టర్ నోరీ క్యాన్సర్ ఉన్న కణితి దగ్గరే రేడియో ధార్మిక పదార్థాలను ఉంచి చికిత్స చేసే వినూత్న పద్ధతిని ప్రపంచానికి పరిచయం చేశారు. ముఖ్యంగా గర్భాశయ క్యాన్సర్?, ప్రొస్టేట్ క్యాన్సర్ చికిత్సలో ఆయన తీసుకొచ్చిన మార్పులు లక్షలాది మంది ప్రాణాలను కాపాడాయి. కంప్యూటర్ ఎయిడెడ్ బ్రాకీ థెరపీ విధానానికి ఆయన్నే ఆద్యుడిగా పిలుస్తారు. ఎన్ని దేశాలు తిరిగినా, ఎన్ని గౌరవాలు పొందినా తన సొంతగడ్డపై ప్రేమను మరిచిపోలేదు. హైదరాబాద్‌లోని ఇండో - అమెరికన్ బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి స్థాపనలో ఆయన కృషి వెలకట్టలేనిది.

అమరావతిలో ప్రపంచస్థాయి క్యాన్సర్ ఆసుపత్రి నిర్మాణానికి నోరి దత్తాత్రేయుడు అంకురార్పణ చేశారు. మారుమూల గ్రామాల్లో క్యాన్సర్ స్క్రీనింగ్? క్యాంపులు నిర్వహిస్తూ పేదవారికి అత్యాధునిక వైద్యం అందుబాటులో ఉంచడమే తన లక్ష్యమని ఆయన నిరూపించారు. ప్రస్తుత కాలంలో క్యాన్సర్ చికిత్సలో వస్తున్న మార్పులపై డాక్టర్ నోరి మరింత చురుగ్గా పనిచేస్తున్నారు. ఏఐ సాయంతో క్యాన్సర్‌ను మొదటి దశలోనే గుర్తించే సాంకేతికతను భారత్‌కు తీసుకురావడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇటీవల ఏపీ ప్రభుత్వానికి వైద్య ఆరోగ్య రంగంలో ప్రత్యేక సలహాదారుగా వ్యవహరిస్తూ.. ప్రతి జిల్లాలో క్యాన్సర్ కేర్ సెంటర్ల ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు.

## రెండ్రోజుల్లో మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్

మొదటిపేజీ తరువాయి

రెండు రోజుల్లో మున్సిపల్ షెడ్యూల్ విడుదల అవుతుందని, ఫిబ్రవరి 2వ వారంలో ఎన్నికలు ఉంటాయని పేర్కొన్నారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్?గౌడ్ మాట్లాడుతూ.. 90 శాతం మున్సిపల్?లను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలును భాజపా అడ్డుకుందని విమర్శించారు. మున్సిపల్?లలో అధికార కాంగ్రెస్ పార్టీ జెండాలు ఎగరవేస్తేనే అభివృద్ధి జరుగుతుందన్నారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నందయ్య, నియోజకవర్గ ఇన్?ఛార్జి జువ్వాడి నర్సింగరావు పాల్గొన్నారు.

## నల్గొండ అభివృద్ధి చేసింది నేనే.. చేసేది నేనే: మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ అధికారంలో ఉంటే అభివృద్ధి వేగవంఅవుతుందని ఈ సందర్భంగా చెప్పారు మంత్రి కోమటిరెడ్డి. పేదలకు ఎల్లవేళలా అండగా ఉంటానని అన్నారు. 10 ఏళ్ల BRS పాలనలో అభివృద్ధి శూన్యం అని విమర్శించారు. దీ=హా పార్టీని ప్రజలు ఎప్పుడో బొంద పెట్టారని అన్నారు.

నల్గొండ మున్సిపాలిటీ కార్పొరేషన్ గా మారిందని.. ఇకనుంచి మరింత అభివృద్ధి జరుగుతుందని చెప్పారు. అన్ని డివిజన్లను సమస్యలేని కాలనీలుగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్ల పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు.ప్రతి డివిజన్‌లో ప్రతిరోజూ తాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు. మహిళల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని చెప్పిన మంత్రి.. మహిళా సంఘాలకు పావలా వడ్డీ రుణాలు ఇస్తున్నట్లు గుర్తు చేశారు. మహిళా సంఘాలకు పెట్రోల్ బంకులు, రైస్ మిల్లులు కేటాయించినట్లు తెలిపారు. కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి ప్రభుత్వానికి అండగా నిలవాలని ఈ సందర్భంగా కోరారు.

## అమరావతి మాస్టర్ ప్లాన్..టెండర్ నోటిఫికేషన్ జారీ

అమరావతి రాజధానికి అంతర్జాతీయ విమానాశ్రయం, వరల్డ్ క్లాస్ స్పోర్ట్స్ సిటీ కోసం రెండో విడత భూసమీకరణ ప్రారంభమైన దృష్ట్యా సమీకృత మాస్టర్ ప్లాన్ రూపకల్పనకు సీఆర్డీఏ శ్రీకారం చుట్టింది. ఇందుకోసం అనుభవం కలిగిన కన్సల్టెంట్ నియామకానికి అంతర్జాతీయంగా టెండర్ నోటిఫికేషన్ జారీ చేసింది. టెండర్ షెడ్యూల్ డౌన్‌లోడింగ్ పక్రియ ప్రారంభించి.. ఫిబ్రవరి 6వ తేదీ మధ్యాహ్నం 2 గంటల వరకు గడువుగా నిర్ణయించింది. ఈ నెల 28న సీఆర్డీఏ ప్రాజెక్టు కార్యాలయంలో ప్రీ-ప్రపోజల్ భేటీ నిర్వహించనుంది.

## నైనీ బ్లాక్ టెండర్లపై విచారణ

**- రంగంలోకి దిగిన ఇద్దరు కేంద్ర బృందం సభ్యులు**

నైనీ బొగ్గు బ్లాక్ టెండర్ల వివాదంపై కేంద్ర ప్రభుత్వం దర్యాప్తు చేపట్టింది. కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు ఇద్దరు సభ్యుల సాంకేతిక కమిటీ సింగరేణి భవనానికి చేరుకుని విచారణను ప్రారంభించింది. సీఎస్ఆర్ నిధుల వినియోగం, టెండర్ నిబంధనలు వంటి అంశాలపై కేంద్ర బృందం ఆరా తీస్తోంది. సింగరేణి సీఎండీ కృష్ణ భాస్కర్ వద్ద ఈ బృందం వివరాలు

సేకరిస్తోంది. శుక్రవారం రాత్రి 7 గంటలపాటు విచారణ జరిపింది. నేడు మరోసారి విచారణ చేపట్టిన బృందం వచ్చే సోమవారం తన నివేదికను కేంద్రానికి సమర్పించనుంది. కాగా.. నైనీ బొగ్గు గని టెండర్ నోటిఫికేషన్‌లో సైట్ విజిట్ సర్టిఫికేట్ నిబంధన సరికాదని, అక్రమాలకు దారి తీస్తుందని ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో టెండర్లను రద్దు చేయాలని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశించిన విషయం తెలిసిందే. అలాగే నైనీ బొగ్గు బ్లాక్ టెండర్లలో అవినీతి ఆరోపణలపై స్పందించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి.. సమగ్ర విచారణకు సాంకేతిక కమిటీని ఏర్పాటు చేశారు. ఇద్దరు సభ్యులతో కూడిన కేంద్ర బొగ్గు శాఖ అధికారుల బృందంతో కమిటీ ఏర్పాటైంది. బొగ్గు శాఖ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ చేతనా శుక్లా, బొగ్గు శాఖ టెక్నికల్ డైరెక్టర్ మారపల్లి వెంకటేశ్వర్లు ఈ బృందంలో సభ్యులుగా ఉన్నారు. ఈ బృందం సింగరేణిలో పర్యటించి.. నైనీ కోల్ బ్లాక్ టెండర్ రద్దుకు గల కారణాలపై విచారణ జరిపి, ఆ నివేదికను మూడు రోజుల్లో అందజేయాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది.

## 31 నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

**- 27న ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు**

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలను పురస్కరించుకుని పరభుత్వం ఈనెల 27న అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసింది. పార్లమెంటు బ్జడెట్ సమావేశాలకు ముందు సంప్రదాయం ప్రకారం అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహిస్తున్నట్టు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి 27వ తేదీన పార్లమెంట్‌లోని మెయిన్ కమిటీ రూమ్‌లో ఉదయం 11 గంటలకు సమావేశం ఉంటుందని అన్నారు. బడ్జెట్ సమావేశాల్లో చేపట్టనున్న లెజిస్లేటివ్, ఇతర అంశాలపై ఈ సమావేశంలో చర్చిస్తారు. జనవరి 28న ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించడంతో పార్లమెంటు బ్జడెట్ సమావేశాలు ప్రారంభమవుతాయి. జనవరి 28తో ప్రారంభమయ్యే తొలి విడత బ్జడెట్ సమావేశాలు ఫిబ్రవరి 13న ముగుస్తాయి. రెండో విడత బ్జడెట్ సమావేశాలు మార్చి 9న తిరిగి ప్రారంభమై ఏప్రిల్ 2న ముగుస్తాయి. ఫిబ్రవరి 1వ తేదీ ఆదివారంనాడు కేంద్ర బ్జడెట్ 2026-27ను ఉభయసభల్లోనూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెడతారు. సీతారామన్ వరుసగా ప్రవేశపెడుతున్న తొమ్మిదవ బ్జడెట్ ఇది. ఫిబ్రవరి 2 నుంచి 4వ తేదీ వరకూ రాష్ట్రపతి బ్జడెట్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానం ఉంటుంది. దీనితో పాటు వికసిత్ భారత్ శిక్షా అధిష్టాన్ బిల్లు-2025, ది సెక్యూరిటీస్ మార్కెట్ కోడ్-2025, రాజ్యాంగ (129వ సవరణ) బిల్లు-2024పై సభలో చర్చ ఉంటుంది. ఈ బిల్లులను తదుపరి పరిశీలన కోసం పార్లమెంటరీ స్థాయీ సంఘానికి లేదా సెలెక్ట్ కమిటీలకు పంపనున్నారు. కాగా, గత శీతాకాల సమావేశాల్లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో కేంద్రం తీసుకువచ్చిన వికసిత్ భారత్-గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవికా మిషన్(గ్రామీణ్) చట్టంపైనా పార్లమెంటులో చర్చ జరిగే అవకాశం ఉంది. ప్రభుత్వం చేసిన ఈ మార్పుపై కాంగ్రెస్ విమర్శలు గుప్పించడంతో పాటు కొత్త చట్టానికి వ్యతిరేకంగా దేశవ్యాప్త ప్రచారం సాగిస్తోంది.

## బారాముల్లా ఎంపికి కస్టడీ పెరోల్

**- పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల కోసం మంజూరు**

బారాముల్లా ఎంపీ షేక్ అబ్దుల్ రషీద్ అలియాస్ ఇంజినీర్ రషీద్ కు పార్లమెంటు బ్జడెట్ సమావేశాల నేపథ్యంలో కస్టడీ పెరోల్ మంజూరైంది. ఉగ్రనిధుల కేసులో నిందితుడైన రషీద్ ప్రస్తుతం ఢిల్లీలోని తిహాడ్ జైలులో ఉన్నారు. జనవరి 28 నుంచి ప్రారంభమవుతున్న పార్లమెంటు బ్జడెట్ సమావేశాలకు హాజరయ్యేందుకు ఆయనకు అనుమతిస్తూ ఢిల్లీలోని పాటియాలా హౌస్ కోర్టు కస్టడీ పెరోల్ మంజూరు చేసింది.పార్లమెంటు సమావేశాల్లో హాజరయ్యేందుకు తాత్కాలిక బెయిల్ కానీ, కస్టడీ పెరోల్ కానీ ఇవ్వాలని రషీద్ ఇటీవల కోర్టును కోరారు. దీనిపై సమాధానం ఇవ్వాలని ఎన్ఐఏకు గతవారం ప్రత్యేక ఎన్ఐఏ జడ్జి ప్రశాంత్ శర్మ నోటీసులు జారీచేశారు. కోర్టు తాజా ఆదేశాలపై రషీద్ తరఫు న్యాయవాది నిషిత గుప్తా మాట్లాడుతూ, బ్జడెట్ సమావేశాలు జరిగే జనవరి 28 నుంచి ఏప్రిల్ 2 వరకూ అన్ని రోజులూ హాజరయ్యేందుకు కోర్టు అనుమతించిందని చెప్పారు. పార్లమెంటు సెక్యూరిటీతో పాటు పోలీసు సెక్యూరిటీతో ఈ సమావేశాలకు రషీద్ హాజరవుతారని తెలిపారు. జమ్మూకశ్మీర్‌లో ఉగ్రనిధుల కేసుకు సంబంధించి 2019లో రషీద్‌ను అరెస్టు చేశారు. విచారణలో ఉండగానే ఆయన 2024 లోక్‌సభ ఎన్నికల్లో బారాముల్లా నియోజకవర్గం నుంచి పోటీ చేసి నేషనల్ కాన్ఫరెన్స్ నేత, మాజీ ముఖ్యమంత్రి ఫరూక్ అబ్దుల్లాపై 2 లక్షల పైచిలుకు ఓట్ల ఆధిక్యతతో గెలుపొందారు. కాగా, రెండు విడతల బ్జడెట్ సమావేశాల్లో భాగంగా తొలివిడత జనవరి 28న ప్రారంభమై ఫిబ్రవరి 13 వరకూ జరుగుతుంది. తిరిగి మార్చి 9న ప్రారంభమై ఏప్రిల్ 2న ముగుస్తుంది. ఫిబ్రవరి 1వ తేదీ ఆదివారంనాడు పార్లమెంటులో బ్జడెట్ సమర్పణ జరుగుతుంది.

## నగరిలో సిఎం చంద్రబాబు పర్యటన

నగరి నియోజకవర్గంలో సీఎం చంద్రబాబు విస్తృత పర్యటన చేపట్టారు. స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు చంద్రబాబు ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా నగరి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా చెత్త సేకరణ ప్రచార రథాలను ఆయన ప్రారంభించారు. పారిశుద్ధ్య కార్మికులకు శానిటరీ పరికరాలను అందజేసి, ఉత్తమ ప్రతిభ కనబర్చిన కార్మికులను అభినందించారు. ఆ తర్వాత స్టాల్స్‌ను సందర్శించిన సీఎం.. ప్రకృతి వ్యవసాయం విషయంలో అధికారులను ప్రశ్నించారు. వారి సమాధానాలు సంతృప్తికరంగా లేకపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. నగరికి 5000 ఎకరాలతో ఎకనమిక్ క్లస్టర్ ఏర్పాటు చేయడానికి ముఖ్యమంత్రి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. సోమశిల నుంచి స్వర్ణముఖి ప్రాజెక్టు పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాశ్ మాట్లాడుతూ.. తమ నియోజకవర్గానికి కృష్ణమ్మ నది నీటిని తీసుకురావాలని కోరారు. తాగునీటిలో రంగు కలుస్తున్న సమస్య ఉందని, దానికి త్వరితగతిన పరిష్కారం చూపాలని సీఎంను కోరారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో స్వచ్ఛాంధ్ర కేవలం ప్రభుత్వ కార్యక్రమం కాదని.. అది మన జీవన విధానంగా మారాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. శనివారం నగరిలో నిర్వహించిన స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ.. నిరంతరం ప్రజాసేవలో పాల్గొని సమస్యలను పరిష్కరించాలన్నారు.

## బండి,ధర్మపురిలలకు కెటిఆర్ లీగల్ నోటీసులు

**- పరువు తీసినందుకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్**

ఐంద్ర మంత్రి బండి సంజయ్, ఎంపీ ధర్మపురి అర్వింద్‌కు బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ లీగల్ నోటీసులు పంపించారు. తనపై, తన కుటుంబంపై నిరాధారమైన, పరువు నష్టం కలిగించే వ్యాఖ్యలు చేసినందుకు సంజయ్, అర్వింద్‌లకు విడివిడిగా లీగల్ నోటీసులు జారీ చేశారు. తన రాజకీయ ప్రతిష్ఠను దెబ్బతీసేలా, ప్రజల్లో తనపై ఉన్న నమ్మకాన్ని సడలించేలా వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణిస్తున్నట్టు కేటీఆర్ తెలిపారు. బాధ్యతాయుతమైన పదవుల్లో ఉండి అడ్డగోలుగా మాట్లాడిన వీరు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఎలాంటి సాక్ష్యాధారాలు లేకుండా కేవలం దురుద్దేశం పూర్వకంగా, రాజకీయాల కోసం దిగజారి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఈ మేరకు బండి సంజయ్, అర్వింద్‌లకు కేటీఆర్ తన న్యాయవాదులతో నోటీసులు పంపించారు. కేటీఆర్ కుటుంబం ఫోన్ ట్యాపింగ్ ద్వారా రూ.వేల కోట్లు సంపాదించిందని, సెలబ్రిటీల ఫోన్లు ట్యాప్ చేశారంటూ ఈనెల 23న నిర్వహించిన ప్రెస్ మీట్‌లో బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు పూర్తిగా అవాస్తవమని కేటీఆర్ పేర్కొన్నారు. ఇప్పటికే బండి సంజయ్‌పై సిటీ సివిల్ కోర్టులో పరువు నష్టం దావా నడుస్తున్నప్పటికీ, మళ్లీ అదే తరహాలో తప్పుడు ఆరోపణలు చేయడం దురుద్దేశపూర్వకమని మండిపడ్డారు. మరోవైపు ఎంపీ ధర్మపురి అర్వింద్‌కు పంపిన నోటీసులో ఆయన చేసిన వ్యక్తిగత దూషణలను తప్పుబట్టారు. డ్రగ్స్ సేవించడం, సరఫరా చేస్తున్నారంటూ అర్వింద్ చేసిన వ్యాఖ్యలు ఆక్షేపణీయమని పేర్కొన్నారు.

## మున్సిపల్ ఎన్నికలకు బిఆర్ఎస్ ఇన్‌ఛార్జిలు

**- మున్సిపాలిటీల వారీగా సమన్వయ కర్తల నియామకం**

పురపాలక ఎన్నికల కోసం బిఆర్ఎస్ ఇన్‌ఛార్జిలను నియమించింది. త్వరలో ఎన్నికలు జరగనున్న కార్పొరేషన్లు, మున్సిపాలిటీల వారీగా సమన్వయకర్తల జాబితాను ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విడుదల చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి మున్సిపాలిటీ, కార్పొరేషన్‌ను ఒక సీనియర్ నాయకుడికి ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్పగించారు. క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులను సమన్వయం చేయడం, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ఎన్నికల వ్యూహాలను రూపొందించడం సమన్వయకర్తల ప్రధాన బాధ్యత అని కేటీఆర్ తెలిపారు. ఎన్నికల పక్రియ ప్రారంభం నుంచి ముగిసే వరకు నిరంతరం ఆయా మున్సిపాలిటీల్లో అందుబాటులో ఉంటారని చెప్పారు. ఎన్నికల్లో అత్యంత కీలకమైన అభ్యర్థుల ఎంపిక పక్రియలో ఇన్‌ఛార్జిలు కీలక పాత్ర పోషిస్తారన్న ఆయన... స్థానిక నాయకత్వంతో చర్చించి, గెలుపు గుర్రాలను గుర్తించి, నివేదికలను ఎప్పటికప్పుడు పార్టీ అధిష్ఠానానికి సమర్పిస్తారని పేర్కొన్నారు. పార్టీ రూపొందించిన ప్రచార కార్యక్రమాలను ప్రజల్లోకి సమర్థంగా తీసుకెళ్లడం, బూత్ లెవల్ ఏజెంట్లను సమన్వయం చేయడం వంటి అంశాలను పర్యవేక్షిస్తారని కేటీఆర్ తెలిపారు. ఎన్నికల సరళి, క్షేత్రస్థాయి పరిస్థితిని ఎప్పటికప్పుడు పార్టీ కేంద్ర కార్యాలయానికి నివేదించేలా ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రజల మద్దతుతో మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.

## ఆపరేషన్ సిందూర్‌పై రాజీ లేదు ఈ విషయంలో నా అభిప్రాయాలు నాకున్నాయి

**- కాంగ్రెస్‌తో విభేదాలపై ఎంపి శశిథరూర్**

పార్లమెంటులో పార్టీ నియమావళిని తాను ఎప్పుడూ ఉల్లంఘించలేదని కాంగ్రెస్ సీనియర్ నేత, తిరువనంతపురం ఎంపీ శశిథరూర్ అన్నారు. 'ఆపరేషన్ సిందూర్' విషయంలోనే తనకు పార్టీతో అభిప్రాయభేదాలున్నట్టు చెప్పారు. అయితే ఈ విషయంలో తాను క్షమాపణ కోరనని తెలిపారు. పహల్గాం ఉగ్రదాడి అనంతరం ఆపరేషన్ సిందూర్‌ను భారత్ చేపట్టింది. పాక్ ప్రేరేపిత ఉగ్రవాదాన్ని ఎండగట్టేందుకు విదేశాలకు వెళ్లిన కేంద్ర ప్రతినిధి బృందంలో శశిథరూర్ ఉండటం సొంత పార్టీ నుంచి విమర్శలకు దారితీసింది. కేరళ లిటరేచర్ ఫెస్టివల్ సందర్భంగా మీడియా అడిగిన ఒక ప్రశ్నకు శశిథరూర్ స్పందిస్తూ, ఆపరేషన్ సిందూర్ అంశలో తాను ఒక బలమైన నిర్ణయం తీసుకున్నానని, దానికి కట్టుబడి ఉన్నానని, దానిపై తాను క్షమాపణ కోరనని తెలిపారు. ఆపరేషన్ సిందూర్‌కు ముందు తాను రాసిన ఆర్టికల్‌ను థరూర్‌ను ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఒక రచయితగా పహల్గాం గురించి తాను ఆర్టికల్ రాశానని, ఉగ్రదాడులకు తగిన సైనిక స్పందన ఉండాలని అందులో చెప్పానని, అభివృద్ధిపై దృష్టిసారించిన భారత్ దీర్ఘకాల ఘర్షణలకు వెళ్లకుండా ఉగ్రవాద శిబిరాలను టా÷-గ్గ÷ట్ చేయాలని అందులో పేర్కొన్నానని చెప్పారు. తాను ఏదైతే అభిప్రాయపడ్డానో అదేవిధంగా పాక్ ఉగ్రవాద శిబిరాలను భారత్ ధ్వంసం చేయడం తనకు ఆశ్చర్యం కలిగించిందని అన్నారు. పార్టీ అధినాయకత్వంతో థరూర్‌కు విభేదాలున్నాయని, రాహుల్ గాంధీ ఇటీవల కొచ్చి వెళ్లినప్పుడు ఆయనకు ప్రాధాన్యత ఇవ్వలేదని, రాష్ట్ర నాయకులు సైతం థరూర్‌ను ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఇటీవల ఊహాగానాలు వెలువడ్డాయి. ఈ పరిణామాలపై థరూర్ సైతం అసంతృప్తితో ఉన్నారని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఆయన తాజా వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. కాగా, కేరళ అసెంబ్లీ ఎన్నికలపై ఆ రాష్ట్ర నాయకులతో ఏఐసీసీ అధిష్ఠానం శుక్రవారంనాడు సమావేశమైంది. దీనికి కూడా శశిథరూర్ గైర్హాజరయ్యారు. పార్టీకి థరూర్ అవసరం ఇంకెంతమాత్రం లేదంటూ సందీప్ దీక్షిత్ సహా పలువురు పార్టీ నేతలు దీనిపై వ్యాఖ్యానించారు. శశిథరూర్ గైర్హాజరు వెనుక పార్టీతో విభేదాలే కారణమని ఊహాగానాలు సైతం వెలువడ్డాయి. దీనిపై తాజాగా శశిథరూర్ స్పందించారు. పార్టీ అంతర్గతం వ్యవహారాలపై బహిరంగంగా మాట్లాడటం సరికాదన్నారు. రాజకీయ డిక్లరేషన్ చేసేందుకు తాను ఇక్కడికి రాలేదని, ఇది లిటరరీ ఫెస్టివల్ అని అన్నారు. పార్టీ నాయకత్వంతోనే ఈ విషయం ప్రస్తావించగలనని, బహిరంగ వేదికలమీద కాదని చెప్పారు. సమవేశంలో పాల్గొనే విషయంలో తన అసక్తతను తెలియజేస్తూ పార్టీకి ముందస్తు సమాచారం ఇచ్చినట్టు తెలిపారు.

## దేశవ్యాప్తంగా 18వ రోజ్‌గార్ మేళా

**- 61,000 మందికి నియామక పత్రాలు అందించిన మోడీ**

దేశవ్యాప్తంగా శనివారం జరిగిన 18వ రోజ్‌గార్ మేళా కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ 61,000 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందించారు. కొత్తగా వివిధ శాఖల్లో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు వచ్చిన వారికి నియామక పత్రాలను మోదీ వర్చువల్‌గా అందజేశారు. ఈ కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దేశవ్యాప్తంగా 45 కేంద్రాల నుంచి నిర్వహించారు.

ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. మొత్తం నియామకాల్లో 49,200.. హోంమంత్రిత్వ శాఖ,పారామిలిటరీ దళాలకు సంబంధించినవని తెలిపారు. మహిళా కానిస్టేబుల్స్ భారీగా నియమితులవు తున్నారని, గత 11 సంవత్సరాల్లో ప్రభుత్వం అనేక సౌలభ్య చర్యలు తీసుకున్నందు వల్ల ఇది సాధ్యమైందని వివరించారు. బీఎస్ఎఫ్ మహిళా దళాలు సరిహద్దుల్లో జీరో లైన్ వద్ద ఉద్యోగాలు చేస్తున్నాయని, రిపబ్లిక్ డే పరేడ్‌లో సీఆర్‌పీఎఫ్ పురుష దళానికి మహిళా అసిస్టెంట్ కమాండెంట్ నాయకత్వం వహిస్తుందని ఆయన పేర్కొన్నారు. రోజ్‌గార్ మేళా కార్యక్రమం ద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం, ప్రభుత్వ నిబద్ధతను చాటి చెబుతోందని మోదీ పేర్కొన్నారు. ఈ మేళాల ద్వారా ఇప్పటివరకూ 11 లక్షలకు పైగా నియామక పత్రాలు విడుదల చేశారు. వివిధ మంత్రిత్వ శాఖలు.. హోం వ్యవహారాలు, ఆరోగ్యం, ఆర్థిక సేవలు, ఉన్నత విద్య విభాగాలతోపాటు ఇతర శాఖల్లో ఈ నియామకాలు జరిగాయి. దేశవ్యాప్తంగా ఉన్న యువత ఈ కార్యక్రమంలో పాల్గొని ఉద్యోగ నియామక పత్రాలు స్వీకరించారు.

# ఖమ్మం జిల్లాలో విజయవంతంగా ముగిసిన జాతీయ పులుల అంచనా లెక్కింపు (ఏ.ఐ.టీ.ఈ-2026)

**– వన్యప్రాణి సంరక్షణలో భాగస్వాములైన ఎన్జీవోలు, వాలంటీర్లు మరియు మహిళలు విద్యార్థులు.**

**కరపత్రం ప్రతినిధి –ఖమ్మం:**
ఖమ్మం అటవీ శాఖ పరిధిలో గత ఏడు రోజులుగా అత్యంత క్రమశిక్షణతో, శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించిన 'ఆల్ ఇండియా టైగర్ ఎస్టిమేషన్ (ఏఐటీయీ) – 2026' క్షేత్రస్థాయి గణన శనివారంతో విజయవంతంగా ముగిసింది. ఈ నెల జనవరి 19న ప్రారంభమై 25 వరకు కొనసాగిన ఈ బృహత్తర కార్యక్రమంలో అటవీ శాఖ యంత్రాంగంతో పాటు పౌర సమాజం, ముఖ్యంగా పర్యావరణ ప్రేమికులు మరియు యువత పెద్ద ఎత్తున భాగస్వాములయ్యారు.

### సమగ్ర క్షేత్రస్థాయి పరిశీలన



ఖమ్మం, తల్లాడ, సత్తుపల్లి, కరపల్లి మరియు మధిర రేంజ్?ల పరిధిలోని దట్టమైన అటవీ ప్రాంతాల్లో ఈ సర్వే నిర్వహించబడింది. ఏడు రోజుల పాటు వాలంటీర్లు, అటవీ సిబ్బంది కలిసి వృక్షజాలం, జంతుజాలం మరియు వాటి ఆవాసాలపై విస్తృతమైన పరిశోధనలు చేశారు. ఈ గణనలో కేవలం జంతువులనే కాకుండా, అడవిలోని జీవవైవిధ్యాన్ని ప్రతిబింబించే వానముడులు, ఔషధ మొక్కలు, గడ్డి భూములు మరియు నెక్టార్ హోస్ట్ మొక్కలను కూడా శాస్త్రీయంగా గుర్తించారు.



### సాంకేతికతతో వన్యప్రాణుల జాడలు

వన్యప్రాణుల ఉనికిని గుర్తించేందుకు ఆధునిక 'ఎం–స్ట్రైప్స్' యాప్ ను వినియోగించారు. జంతువుల మలం (స్కాట్), మూత్ర, పాదముద్రలు (పగ్?మార్క్స్), గీతలు, ఈకలు మరియు శబ్దాల ఆధారంగా డేటాను నమోదు చేశారు.
– గుర్తించిన జంతుజాలం: చిరుతలు, అడవి పందులు, నాలుగు కొమ్ముల జింకలు, అడవి పిల్లులు, ఇండియన్ ఫాక్స్, ముంగిసలు మరియు వివిధ రకాల సరీసృపాలను గుర్తించారు.
– పక్షిజాలం: నెమళ్లు, లాఫింగ్ డవ్స్, సర్పెంట్ ఈగిల్స్, జంగిల్ బాబ్లర్ వంటి పక్షులను ప్రత్యక్షంగా మరియు వాటి కూతల ద్వారా వాలంటీర్లు నమోదు చేశారు.

### మహిళా శక్తి మరియు వాలంటీర్ల చురుకైన పాత్ర

ఈసారి సర్వేలో తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల నుండి వచ్చిన వాలంటీర్లు పాల్గొనడం విశేషం. ముఖ్యంగా మహిళా విద్యార్థులు అటవీ ప్రాంతాల్లోని కఠిన పరిస్థితులను, కొండ ప్రాంతాలను అధిగమించి క్షేత్రస్థాయిలో అటవీ శాఖకు సహకరించడంపై సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి. ఓరుగల్లు వైల్డ్?లైఫ్ సొసైటీ (ఒాబెూ) వంటి స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు సాంకేతిక సహకారాన్ని అందిస్తూ సర్వే పారదర్శకంగా జరిగేలా కృషి చేశారు.

### ఖమ్మం జిల్లా ణఖీూ గారి అభినందనలు

సర్వే ముగింపు సందర్భంగా వాలంటీర్లకు ప్రశంసాపత్రాలను అందజేసిన ఖమ్మం జిల్లా అటవీ అధికారి శ్రీ సిద్ధార్థ విక్రమ్ సింగ్, ఐ.ఎఫ్.ఎస్., గారు మాట్లాడుతూ.. "వన్యప్రాణి సంరక్షణ అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు, అది ప్రతి పౌరుని కర్తవ్యం. ఈ సెన్సస్ సందర్భంగా అటవీ శాఖ సిబ్బందితో భుజం భుజం కలిపి ఎన్.జి.ఓ. లు కలిసి పని చేస్తే ఎంతో అటవీ పురోగతి సాదిస్తుందని, ఈ సందర్భంగా కృషి చేసిన వాలంటీర్ల పర్యావరణ స్పృహ అభినందనీయం. ఈ ఏడు రోజుల డేటా భవిష్యత్తులో పులుల సంరక్షణకు మరియు అటవీ సుస్థిరతకు కీలకమైన ప్రణాళికలు రూపొందించడానికి దోహదపడుతుంది" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ ఉన్నతాధికారులు, ఎన్జీవో ప్రతినిధులు, విద్యార్థులు మరియు వాలంటీర్లు పాల్గొని, వన్యప్రాణి సంరక్షణకై తమ నిబద్ధతను చాటారు.

# ఓక్ లైసియం ఇంటర్నేషనల్ స్కూల్ డైరెక్టర్ శ్రీ శాంతి స్వరూప్ రెడ్డి చేతుల మీదుగా వాలీబాల్ విజేతలకు బహుమతుల ప్రధానం

**కరపత్రం ప్రతినిధి దిన పత్రిక మల్కాజిగిరి మండల**
సైనిక్?పురి జీబీఆర్ స్పోర్ట్స్ సెంటర్ లో మాస్టర్ రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన రణవీర్ అండ్ శ్రేయాన్ వాలీబాల్ అకాడమీ టోర్నమెంట్ నేడు ఘనంగా ముగిసింది. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఓక్ లైసియం ఇంటర్నేషనల్ స్కూల్ డైరెక్టర్ శ్రీ శాంతి స్వరూప్ రెడ్డి గారు విజేతలకు ట్రోఫీని అందజేశారు.

**క్రీడలు క్రమశిక్షణకు మార్గాలు: శాంతి స్వరూప్ రెడ్డి**
ఈ సందర్భంగా శ్రీ శాంతి స్వరూప్ రెడ్డి గారు సభను ఉద్దేశించి ప్రసంగించారు.



ఆయన మాట్లాడుతూ.. "విద్యార్థి దశ నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవడం వల్ల శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుంది. ఓక్ లైసియం ఇంటర్నేషనల్ స్కూల్ ఎల్లప్పుడూ విద్యార్థులలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాలను వెలికితీయడానికి ప్రాధాన్యతనిస్తుంది. నేటి పోటీలో



క్రీడాకారులు ప్రదర్శించిన క్రీడా స్ఫూర్తి అభినందనీయం," అని కొనియాడారు. ఇలాంటి టోర్నమెంట్లు గ్రామీణ మరియు పట్టణ ప్రాంత క్రీడాకారులకు మంచి వేదికలని ఆయన పేర్కొన్నారు. హోరాహోరీగా సాగిన ఫైనల్ మ్యాచ్ లో ఈసీఐఎల్ స్పోర్ట్స్ క్లబ్ ఘనవిజయం సాధించింది. ముఖ్య అతిథి శాంతి స్వరూప్ రెడ్డి గారి చేతుల మీదుగా కెప్టెన్ శ్రవణ్ మరియు జట్టు సభ్యులు విజేత ట్రోఫీని అందుకున్నారు.

**బహుమతులు అందుకున్న జట్టు సభ్యులు:**
**కెప్టెన్: శ్రవణ్**
**వైస్ కెప్టెన్: తిరుమల్**
**సభ్యులు: గోపాల్, రాజీవ్, రాజశేఖర్, ప్రశాంత్, యువరాజ్.**
ఈ కార్యక్రమంలో కొండల్ రెడ్డి, వేణారామ్, హీరాలాల్ చౌదరి, అశోక్, లింగం, బాబులాల్, వెంకట్, బాలు తదితరులు పాల్గొని క్రీడాకారులను ఉత్సాహపరిచారు.

# భీమేశ్వర స్వామిని దర్శించుకున్న ఆర్టిఐ కమిషనర్





**కరపత్రం ప్రతినిధి వేములవాడ**
వేములవాడ శ్రీ భీమేశ్వర స్వామిని తెలంగాణ రాష్ట్ర (ఆర్టిఐ) సమాచార కమిషనర్ పి.వి శ్రీనివాసరావు ఆదివారం కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనం అనంతరం ఆలయ అర్చకులు, వేద పండితులు ఆశీర్వచనం గావించగా, ఆలయ ఈవో ఎల్. రమాదేవి శేషవస్త్రం కప్పి లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. అనంతరం కమిషనర్ ను భీమేశ్వర వసతి గృహంలో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు జి. శ్రావణ్ కుమార్, బ్రహ్మన్న గారి శ్రీనివాస్, అశోక్ కుమార్, పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించాలి

**– అతివేగమే ప్రమాదాలకు మూలకారణం**
**– క్యాబ్, ఆటో డ్రైవర్లకు విస్తృత అవగాహన సదస్సు**
**– హుజురాబాద్ మోటార్ వాహనాల తనిఖీ అధికారి కంచి వేణు**

**కరపత్రం ప్రతినిధి హుజురాబాద్:జనవరి 25**
జాతీయ రోడ్డు భద్రత మహోత్సవాన్ని పురస్కరించుకుని హుజురాబాద్ పట్టణంలో మోటార్ క్యాబ్ ఓనర్లు, డ్రైవర్లు, ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మోటార్ వాహనాల తనిఖీ అధికారి కంచి వేణు ముఖ్య అతిథిగా పాల్గొని వాహనదారులకు విలువైన సూచనలు చేశారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతివేగమే రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణమని, వేగం తగ్గితేనే ప్రాణాలు నిలుస్తాయన్న సత్యాన్ని ప్రతి వాహనదారుడు గుర్తుంచుకోవాలి అని హెచ్చరించారు. ముందుగానే ప్రయాణం ప్రారంభించి, తొందరపాటు లేకుండా క్షేమంగా గమ్యాన్ని చేరుకోవడమే ఉత్తమ మార్గమన్నారు.
డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం చట్టవిరుద్ధమని, అలాంటి చర్యలు తమతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా ప్రమాదంలోకి నెట్టేస్తాయని స్పష్టం చేశారు. ట్రాఫిక్ నియమాలను గమనిస్తూ, సహనంతో వాహనం నడపాలని సూచించారు. డ్రైవర్లు



తమ పక్కన అదనంగా ఎవరినీ ఎక్కించుకోకూడదని, మలుపులు, రద్దీ ప్రాంతాల్లో తప్పనిసరిగా వాహనాన్ని నెమ్మదిగా నడపాలని తెలిపారు.
సరైన హారన్ వినియోగం, రాత్రి వేళ ఎదురుగా వాహనాలు వచ్చినప్పుడు హెడ్ లైట్?ను డిప్ చేయడం వంటి చిన్న జాగ్రత్తలే పెద్ద ప్రమాదాలను నివారిస్తాయని అన్నారు. నిర్ధారిత స్థలాల్లోనే వాహనాలను పార్కింగ్ చేయాలని, రాత్రి వేళ వాహనాన్ని నిలిపినప్పుడు తప్పనిసరిగా పార్కింగ్ లైట్లు వేయాలని సూచించారు.
వాహనం నడుపుతున్న సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం, పక్కవారితో సంభాషణలు చేయకూడదని, మలుపు తిరిగేటప్పుడు లేదా వాహనం నిలుపుతున్నప్పుడు చేతి సంకేతాలు స్పష్టంగా ఇవ్వాలని చెప్పారు. మోటార్ క్యాబ్?లు, ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవడం ప్రమాదాలకు ఆహ్వానం పలకడమేనని హెచ్చరించారు.
మద్యం సేవించి వాహనం నడపడం, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం, ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించడం వల్ల అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వాహనాలకు సంబంధించిన ఇన్సూరెన్స్, ట్యాక్స్, పొల్యూషన్ సర్టిఫికెట్ వంటి రికార్డులు ఎప్పుడూ వాహనంలో ఉండేలా చూసుకోవాలని సూచించారు.
ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ఇది చట్టపరమైన నిబంధన మాత్రమే కాకుండా ప్రాణరక్షణ సాధనమని తెలిపారు. వాహనదారులు బయటకు వెళ్లినప్పుడు ఇంట్లో తమ కోసం కుటుంబ సభ్యులు వెయ్యి కళ్లతో ఎదురు చూస్తుంటారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి అని భావోద్వేగంగా చెప్పారు. ప్రమాదాల్లో కుటుంబ పెద్ద దిక్కును కోల్పోతే ఆ కుటుంబం మొత్తం అనాథలా మారుతుందని హెచ్చరించారు.
కాబట్టి రోడ్డుపై వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను కచ్చితంగా పాటించి, ఇతరులకు ఇబ్బంది కలగకుండా, బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని సూచించారు. ప్రతి వాహనదారుడికి రోడ్డు భద్రతపై పూర్తిస్థాయి అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు.
ఈ కార్యక్రమంలో ట్రాన్స్?పోర్ట్ కానిస్టేబుల్ నాగరాజు, హోంగార్డ్ బుర్ర సురేష్, క్యాబ్ డ్రైవర్లు, ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# భీమన్న సేవలో ప్రముఖులు





**కరపత్రం ప్రతినిధి వేములవాడ**
వేములవాడ శ్రీ భీమేశ్వర స్వామిని ఆదివారం నూతనంగా కన్ఫామ్ ఐఏఎస్ అధికారిగా నియామకమైన శ్యామ్ ప్రసాద్ లాల్, తెలంగాణ రాష్ట్ర హస్తకళల కార్పొరేషన్ చైర్మన్ నాయుడు సత్యనారాయణ కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు, వేద పండితులు శాస్త్రోక్తంగా ఆశీర్వచనం గావించగా, ఆలయ కార్యనిర్వహణాధికారి ఎల్. రమాదేవి స్వామివారి శేష వస్త్రం కప్పి, లడ్డు ప్రసాదాన్ని అందజేశారు.

# నిత్యాన్నదాన ట్రస్టుకు విరాళాలు



**కరపత్రం ప్రతినిధి వేములవాడ**
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ నిత్యాన్నదాన ట్రస్టుకు ఆదివారం హైదరాబాద్ నార్సింగ్ కు చెందిన మారం సాయి శ్రీతారెడ్డి, గురజాల విభావరి రెడ్డి, కణతాలా అతిరత్ రెడ్డి కుటుంబ సభ్యులు 1,60,000/- విరాళంగా అందజేశారు. శాశ్వత అభిషేకాల కోసం రూ.30,000/- విరాళం అందించారు. అలాగే హైదరాబాద్ చిక్కడపల్లికి చెందిన వెన్నెల సుజాత- నవీన్ కృష్ణ దంపతులు రూ. 51,116/- విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిత్యాన్నదాన పర్యవేక్షకులు పూజిత, సీనియర్ అసిస్టెంట్ కూరగాయల శ్రీనివాస్, ఒన్నారం భాస్కర్, రుద్ర సమీరా ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# కరీంనగర్ జిల్లా కలెక్టర్ కు విశిష్ట గౌరవం

**– ఎన్నికల నిర్వహణలో ఉత్తమ కృషికి రాష్ట్ర స్థాయి అవార్డు**

**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ జనవరి 25**
జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర స్థాయి వేడుకల్లో కరీంనగర్ జిల్లాకు మరో విశిష్ట గౌరవం దక్కింది.ఎన్నికల నిర్వహణలో వినూత్న ఓటర్ల అవగాహన కార్యక్రమాలు, శిక్షణ, సామర్థ్యాభివృద్ధి రంగంలో చేసిన ఉత్తమ కృషికి గాను కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి రాష్ట్ర స్థాయి అవార్డుకు ఎంపికయ్యారు.
హైదరాబాద్?లో రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా ఈ అవార్డును కలెక్టర్ స్వీకరించారు. కలెక్టర్ దిశా నిర్దేశంలో ఎన్నికల ప్రక్రియలో కీలక పాత్ర వహించే ఎన్నికల




అధికారులు, సహాయక అధికారులు, పోలింగ్ సిబ్బంది, పరిశీలకులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు.
ఎన్నికల నిబంధనలు, విధివిధానాలపై స్పష్టమైన అవగాహన కల్పించడం, సిబ్బంది నైపుణ్యాలను మెరుగుపరచడం, పారదర్శకతతో ఎన్నికలు నిర్వహించేలా చర్యలు చేపట్టడం ఈ అవార్డుకు ప్రధాన కారణంగా నిలిచాయి. వినూత్న ఓటర్ల అవగాహన కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా ప్రజాస్వామ్యంపై ప్రజల్లో నమ్మకం పెంపొందించడంలో జిల్లా ఎన్నికల యంత్రాంగం విశేషంగా కృషి చేసింది.
ఈ సందర్భంగా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ జిల్లా యంత్రాంగం, ఎన్నికల అధికారులు, సిబ్బంది అందరి సమష్టి కృషి వల్లే ఈ అవార్డు సాధ్యమైంది" అని తెలిపారు.
ఎన్నికల నిర్వహణలో భాగస్వాములైన ప్రతి ఒక్క అధికారికి అభినందనలు తెలిపారు. ఈ అవార్డు జిల్లా ఎన్నికల యంత్రాంగం ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి, సుశిక్షిత సిబ్బందితో నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించగల సామర్థ్యాన్ని ప్రతిబింబిస్తోందని అధికారులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# పెండ్లి కుమారుడిని ఆశీర్వదించిన మంత్రి..

**కరపత్రం ప్రతినిధి సంగారెడ్డి ప్రతినిధి:**



కాంగ్రెస్ పార్టీ మైనారిటీ శీను నాయకుడి కుమార్తె వివాహానికి హాజరై పెళ్లి కుమారుని ఆశీర్వదించిన రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ. సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం కంకోల్ లోని బ్రదర్స్ ఫంక్షన్ హల్ లో కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు ఖయ్యూమ్ కుమార్తె వివాహ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిపించారు. ఈ వివాహ కార్యక్రమానికి అతిథిగా హాజరైన మంత్రి దామోదర్ రాజనర్సింహ పెండ్లి కుమారుడిని ఆశీర్వదించారు. దీంతో వారి కుటుంబ సభ్యులంతా ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కరపత్రం తెలుగు దిన పత్రిక
సోమవారం జనవరి 26, 2026

## ఘనంగా జాతీయ ఓటర్ దినోత్సవం



**కరపత్రం ప్రతినిధి వేములవాడ**
ప్రతి సంవత్సరం జనవరి 25న భారతదేశంలో జాతీయ ఓటర్ దినోత్సవాన్ని జరుపుకుంటారు. అందులో భాగంగా వేములవాడ పట్టణంలో జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని చెక్కపల్లి చౌరస్తాలోని తెలంగాణ తల్లి విగ్రహం ముందు అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆర్డీవో రాదాబాయి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రాధాన్యతను ప్రతి ఒక్కరికి తెలియజేయడం జరిగిందని, ఓటింగ్ పై అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి తహసిల్దార్ (డీటీ) సురేష్, ఆర్ఐ శ్రీనివాస్, తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## 2వ వార్డు బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా ఉమా శంకర్



**కరపత్రం ప్రతినిధి అందోలు (జనవరి 25)**
అందోలు జోగిపేట మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తుండడంతో ఆయా పార్టీల నుండి అశావాహులు ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నారు. ఆందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలోని 2వ వార్డు బీఅర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ఉమాశంకర్ తన ప్రచారాన్ని కోనసాగిస్తున్నారు. మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ ఆశీస్సులు తనకున్నాయని. బీఆర్ఎస్ పార్టీ టికేట్ తనకే కాయమని ఆయన అశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అభ్యర్థి ఉమాశంకర్ మాట్లాడుతూ.. 2వ వార్డు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు వార్డు సభ్యుల మద్దతుతో విజయం సాధిస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు వార్డులో సమస్యలు చాలా ఉన్నాయని గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధి పనులే జరిగాయన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు గడిచిన ఒక్క అభివృద్ధి పనులు చేపట్టిన దాకలాలు లేవని అన్నారు. జర్నలిజం లో తనకు ఉన్న అనుభవంతో అందోల్ జోగిపేట మున్సిపాలిటీలో తన 2 వ వార్డ్ ని అభివృద్ధి లో నెంబర్ వన్ వార్డ్ గా అభివృద్ధి చేసి చూపిస్తానని ధీమా వ్యక్తం చేసారు.

## ఆయుష్ ఆరోగ్య మందిర్ లో 100 సూర్య నమస్కారాలు



**కరపత్రం ప్రతినిధి వేములవాడ**
వేములవాడ పట్టణంలోని ఆయుష్ ఆరోగ్య మందిర్ ఆధ్వర్యంలో ఆదివారం యోగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. రథసప్తమి సందర్భంగా యోగ శిక్షకులచే యోగ గురువు ఎలిగేటి కృష్ణ 100 సూర్య నమస్కారాలు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రథసప్తమి రోజు సూర్య భగవానుడి యొక్క అనుగ్రహము , తేజస్సు, మానసిక సమస్యలు పోగొట్టడానికి, మనిషి యొక్క సానుకూల శక్తిని పెంపొందించడానికి సూర్య భగవానుడి యొక్క శక్తి నిరంతరం కొనసాగుతుందని, ప్రతి ఒక్కరూ రథసప్తమి రోజు సూర్య భగవానుడికి ఆరాధన చేస్తే మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని, ప్రతిరోజు సూర్య భగవానుడికి పూజ చేయడం వల్ల పాపాలు నశించి మంచి జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎగ్గిలం శ్రీహరి, సనుగుల రవీందర్, ర్యాకం శ్రీనివాస్,పంపరి కృతిక్, పంపరి కౌశిక, గోడ్డి నైనశ్రీ, ర్యాకం హరిణి పాల్గొన్నారు.

## ఆలయ నిత్యాన్నదాన ట్రస్ట్ కు విరాళం



**కరపత్రం ప్రతినిధి వేములవాడ**
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ నిత్యాన్నదాన ట్రస్ట్ కు ఆదివారం హన్మకొండ జిల్లాకు చెందిన చింతల క్రాంతి కుమార్–శ్రీలక్ష్మి దంపతులు 1,00,116/- రూపాయలు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రోటోకాల్ ఏఈఓ గోవిందుల అశోక్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ ఒన్నారం భాస్కర్, రుద్ర సమీరా ఉన్నారు.

## ఎన్నికల్లో యూటీపీఎం, ఎన్సీపీ కలిసి పోటీ



**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని జనవరి 25:**
నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మేకల శ్రీధర్ యాదవ్ ఆధ్వర్యంలో ఉత్తర తెలంగాణ పీపుల్స్ మూవమెంట్ (యూటీపీఎం) వ్యవస్థాపక అధ్యక్షులు మేకల చంద్రశేఖర్ యాదవ్ రాబోయే మున్సిపల్ ఎన్నికలలో కలిసి 5 ఉమ్మడి జిల్లాలు కరీంనగర్, నిజామాబాదు, వరంగల్, ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లాలలో పని చేయుటకు పొత్తుకు తీర్మానం చేసుకున్నారు. ఎన్సీపీ నాయకులు, కార్యకర్తలు యూటీపీఎం నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసిమెలిసి ఎన్నికలలో ఎన్సీపీ అభ్యర్థులను, యూటీపీఎం నుండి పోటీ చేసిన అభ్యర్థులను గెలిపించుటకు సహకరించుకోవాలని తీర్మానించారు. ఎన్సీపీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల శ్రీధర్ యాదవ్ మాట్లాడుతూ ఎన్సీపీ గుర్తు గడియారంపై పోటీ చేసి అభ్యర్థులను గెలిపించుకుని జెండా ఎగురావేస్తమామని ధీమా వ్యక్తం చేసారు. యూటీపీఎం అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో ఎన్సీపీ, యూటీపీఎం సత్తా చాటుతుందని కార్యాచరణ త్వరలోనే ప్రకటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుమార్ నాయక్, గాలి రమేష్ యాదవ్, కేంసారం సమ్మన్న, పోతిరెడ్డి నాగకృష్ణ, జంగ కొమురయ్య, గడ్డి ఐలయ్య, భాస్కర్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## 16వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని వెల్దుర్తి తాసిల్దార్ కార్యాలయం నుండి భారీగా ర్యాలీ నిర్వహించిన

**– ఇంచార్జ్ తహసిల్దార్ శ్రీనివాస్**

**కరపత్రం ప్రతినిధి వెల్దుర్తి మాసాయిపేట జనవరి 25**

మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం తాసిల్దార్ కార్యాలయం నుండి స్థానిక అంబేద్కర్ చౌరస్తా మీదుగా ఆటోల స్టాండ్ వరకు 16వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్నిపురస్కరించుకొని తమ రెవెన్యూ సిబ్బందితో భారీ ర్యాలీని నిర్వహించడం జరిగిందని ఇంచార్జ్ తాసిల్దార్ శ్రీనివాస్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశాల మేరకు వెల్దుర్తి తాసిల్దార్ కార్యాలయం నుండి అంబేద్కర్ చౌరస్తా మీదుగా ఆటో స్టాండ్ ను వద్దకు భారీ ర్యాలీ నిర్వహించడం జరిగిందని 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువత ఓటు హక్కును వినియోగించుకోవాలని భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేయడం జరిగిందని నేటి ప్రజా సౌమ్య వ్యవస్థలో ఓటరు కు ఓటు అనే విలువను 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులకు ఇలా చెప్పడమే లక్ష్యంగా మీ







ఓటు హక్కును ఉపయోగించుకోవాలని వారు తెలియజేశారు ప్రధానంగా యువత ఓటింగ్ లో ప్రాధాన్యతగా పాల్గొంటే ప్రజాస్వామ్య నిర్మాణానికి తోడ్పడాలని ఆయన తెలియజేశారు నేటి సమాజంలో ఓటు హక్కును వినియోగించు కొని వారు సమాజంలో ఉన్న లేకున్నట్లుగానే అవుతుందని ఎన్నికలలో ఓటు హక్కు వచ్చిన యువతి యువకులే కాదు ప్రతి ఒక్కరు ఓటు హక్కు దారులు ఓటు వేసి మేము ఉన్నాము ప్రజాస్వామ్యంలో అని విధంగానే అందరం ఉండాలని ఉద్దేశంతోనే గత కేంద్ర ప్రభుత్వాలు 16 సంవత్సరాల నుండి జాతీయ ఓటరు దినోత్సవాన్ని అనే కార్యక్రమాన్ని నిర్వహించి ఓటు హక్కు అంటే ఏమిటో అని ఓటు హక్కు దారులకు పత్రిక ముఖంగానే కాకుండా ప్రకటనలో కూడా అన్ని మీడియాలో కూడా ప్రచారం చేయడం జరుగుతుంది మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశాల మేరకు ఆదివారం నాడు తమ రెవెన్యూ సిబ్బందితో అందరం 16వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నామని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో వెల్దుర్తి రెవెన్యూ ఇన్స్పెక్టర్ నర్సింగ్ యాదవ్ అంగన్వాడి ఉపాధ్యాయురాలు రెవెన్యూ శాఖ సిబ్బంది స్థానిక బీసీ హాస్టల్ విద్యార్థులు పాల్గొన్నారు

## మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లిహనుమంతరావు

**– మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనిల్ గౌడ్ ఆధ్వర్యంలో**

**– పలు పార్టీల నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరికలు**

**కరపత్రం ప్రతినిధి వెల్దుర్తి మాసాపేట జనవరి 25**
మెదక్ జిల్లా కేంద్రంలో ఆదివారం నాడు మెదక్ సొసైటీ మాజీ చైర్మెన్,మాజీ కౌన్సిలర్ చింతల నర్సింలు,మున్సిపల్ మాజీ వైస్ చైర్మెన్ ఉప్పల కిష్టయ్య, మాజీ కౌన్సిలర్ మాడిశెట్టి అంజయ్య తమ అనుచరులతో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కండువా కప్పి ఆహ్వానించిన మల్కాజిగిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ గార్లు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాములో అప్పుడు మంత్రిగా ఉన్న హరీష్ రావ్ హవేలి ఘనపూర్ మండలం సర్ధన వద్ద మంజీరా నది నుంచి, కొల్చారం మండలం కొంగోడ్ వద్ద హల్దీ వాగు నుంచి అక్రమంగా పెద్ద ఎత్తున ఇసుక తరలించి అమ్ముకున్నారని ఆరోపించారు. హరీష్ రావు మెదక్ జిల్లాలో ఇసుక అమ్ముకుంటే, ఆయన బావ మరిది కేటీఆర్ సిరిసిల్ల జిల్లాలో నుంచి పెద్ద మొత్తంలో
ఇసుకతరలించిఅమ్ముకున్నారనిధ్వజమెత్తారు.బీఆర్ఎస్ప్ర





భుత్వహయాములోమెదక్నుంచిఅనేకప్రభుత్వకార్యాలయాలను సిద్ధిపేట తరలించారని, వాటన్నింటిని మళ్లీ మెదక్ తీసుకొస్తేనే ఆయనకు గౌరవిస్తామని, లేకుంటే ఇక్కడ తిరగకుండా అడ్డుకునే పరిస్థితి ఉంటుందన్నారు.
మెదక్ జిల్లా పరిధిలో ప్రతి మున్సిపాలిటీల ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల నుండి దరఖాస్తు తీసుకోవడం జరుగుతుందాని, దరఖాస్తు చేసుకున అభ్యర్థుల లిస్ట్ గాంధీ భవన్ కు పంపి అభ్యర్థులను ఎంపిక చేయడం జరుగుతుంది. జిల్లాలోని ఎమ్మెల్యేలు,ఇంచార్జిలను



సంప్రదించి నాలుగు మున్సిపాలిటీలో జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో గెలుపు గుర్రాలకే టికెట్లు ఇవ్వడం జరుగుతుందాని అన్నారు. జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో సీనియర్లకు పోటీ చేసే అవకాశం దొరక్క పోతే వారికి నామినేటెడ్ పదవులు ఇస్తామనిభరోసాఇచ్చారు,మన ప్రభుత్వసంక్షేమపథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను గడపగడపకూ తీసుకెళ్లి, ప్రజల ఆశీస్సులతో భారీ విజయాన్ని నమోదు చేద్దాం. ప్రజా సమస్యల పరిష్కారమే మన ఎజెండాగా ముందుకు సాగుదాం! ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పరశురామ్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు గంగాధర్, నాయకులు హఫీజ్ ఉద్దీన్, మ్యాడమ్ బాలకృష్ణ, మధుసూదన్ రావు, రాగి అశోక్, బొద్దుల కృష్ణ, బొజ్జ పవన్ తదితరులు పాల్గొన్నారు.

## టిఎన్జీవో ,టిజిఓ ఆధ్వర్యంలో శ్యాంప్రసాద్ లాల్ కి ఘన సన్మానం

**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ జనవరి 25**
డిప్యూటీ తాసిల్దార్ నుంచి ఐఏఎస్ వరకు కరీంనగర్ గర్వంగా భావించే గాజుల శ్యాం ప్రసాద్ లాల్ ఐఏఎస్ కు ఘన సన్మానం.
డిప్యూటీ తాసిల్దార్ గా తన ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించి, అంచలంచెలుగా ఎదిగి, అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) స్థాయి దాటి ప్రతిష్టాత్మక ఐఏఎస్ హోదా సాధించిన కరీంనగర్ జిల్లాకు గర్వకారణమైన అధికారి గాజుల శ్యాం ప్రసాద్ లాల్ ఐఏఎస్ కరీంనగర్ జిల్లాకు విచ్చేసిన సందర్భంగా, టీఎన్జీవో––టీజీవో ఆధ్వర్యంలో స్థానిక ఫిలిం భవన్?లో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా



ఆయనను గజమాలలు, శాలువాలతో సత్కరించి, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఉద్యోగ సంఘాల నాయకులు మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.
ఈ సందర్భంగా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్, టీఎన్జీవోల జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ––– గాజుల శ్యాం ప్రసాద్ లాల్ డిప్యూటీ తాసిల్దార్ నుంచి అంచలంచెలుగా ఎదిగి ఐఏఎస్ హోదా సాధించడం కరీంనగర్ జిల్లాకే గర్వకారణమని అన్నారు. ప్రజలకు, ప్రభుత్వ ఉద్యోగులకు ఆపద్బాంధవుడిగా, శ్రేయోభిలాషిగా సేవలందించిన ఆయన, ఉద్యోగులందరికీ ఒక ఐకాన్, లెజెండరీ నాయకుడుగా మారారని కొనియాడారు. ఎంత పెద్ద స్థాయికి చేరినా తన మూలాలను, తన జిల్లాను, కరీంనగర్ ఉద్యోగులను మరవకుండా అందరివాడిలా ఉంటూ అందరి మనసులు గెలుచుకున్నారని ప్రశంసించారు.
ఈ కార్యక్రమంలో దారం శ్రీనివాస్ రెడ్డి సంఘం లక్ష్మణరావు, మడిపల్లి కాళీ చరణ్, ముప్పిడి కిరణ్ కుమార్, రాగి శ్రీనివాస్, గూడ ప్రభాకర్ రెడ్డి, గంగారపు రమేష్, ఒంటెల రవీందర్ రెడ్డి, సందీప్ రావు, నాగుల అనిల్, పూర్ణచందర్ రెడ్డి, సత్యం, కొండల్ రెడ్డి, రామ్మోహన్, సత్యం శీను మహేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, నరసన్న, రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ నాయకులు వెంకట్రెడ్డి, విజయ్ పాటు పలువురు ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## 30 మంది యువకులకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన

**– నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి**

**కరపత్రం ప్రతినిధి విభూతి మాసాయిపేట జనవరి 25**
మెదక్ జిల్లానర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో నర్సాపూర్ పట్టణ 1వ వార్డు జగన్నాథ రావు కాలనీ కి చెందిన ఆజం, అస్లాం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో 30 మంది యువకులు చేరడం జరిగింది, నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి యువకులకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు,
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యువత కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ రానున్నరోజుల్లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. వచ్చే నెలలో జరగబోయే మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన మున్సిపల్ కి ఎన్నికల అభ్యర్థిగా నిలబడే వారికి వెన్నలుపు ఉంటూ గెలుపు కోసం ప్రతి ఒక కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని ఆయన తెలియజేశారుఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గుర్రాల మల్లేష్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రిస్వాన్, మినికె రాజు , ఉమర్, మాచునూరి రాజు యాదవ్ , రాజేష్ రావు, సుధీర్ గౌడ్, హరీష్ ,నజీర్ ఉద్దీన్, అజ్మల్ అలీ,రవి శంకర్ , అప్పు ,ఇలియాస్ ఖాన్,రావూఫ్, రసన్,మన్సూర్, ఈతేశం, అక్బర్ , జాంఘీర్, తదితరులు పాల్గొన్నారు.